నేటి దినపత్రిక

# సూర్య

17 వ వసంతంలోకి

ఎన్టీఆర్ - కృష్ణా

సోమవారం 10 జూన్ 2024 పేజీలు 8

## మొక్కు తీర్చుకున్న టిడిపి నాయకులు

**విజయవాడ శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయం వద్ద 101 టెంకాయలతో మొక్కు తీర్చుకున్న టిడిపి నేతలు**

హనుమాన్ జంక్షన్, జూన్ 9, మేజర్ న్యూస్ : గన్నవరం ఎమ్మెల్యేగా యార్లగడ్డ వెంకట్రావు ఘన



విజయం సాధించడం, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడంతో టీడీపీ నాయకులు మొక్కులు చెల్లించుకుంటున్నారు. బాపులపాడు మండలం, కోడూరుపాడు పంచాయితీ పరిదిలోని ఉమామహేశ్వరపురం గ్రామానికి చెందిన బాపులపాడు మండల టిడిపి టి.ఎన్.టి.యు.సి విభాగం అద్యక్షులు బి. పాండురంగారావు యార్లగడ్డ వెంకట్రావు 30000 మెజారిటీతో ఘన విజయం సాధించి, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే విజయవాడ శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద 101 టెంకాయలు కొట్టాలని మొక్కుకున్నారు. తరువాయి 2లో..

### ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార నేపథ్యంలో

## కృష్ణా జిల్లా పరిధిలో ట్రాఫిక్ మళ్లింపు

**జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి**

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : ఈనెల 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేయబోతున్న నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమం గన్నవరం మండల పరిధిలోని కీసరపల్లి, ఐటీ పార్క్ వద్ద నిర్వహిస్తున్న సందర్భంగా, ఈ కార్యక్రమానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఇతర రాష్ట్రాల గవర్నర్లు, కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇతర ప్రముఖులు, అధికారులు హాజరవుతున్న సందర్భంగా వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది పడకుండా, వారి రవాణాకు



అంతరాయం ఏర్పడకుండా పలు ట్రాఫిక్ మళ్లింపు మార్గాలను ఏర్పాటు చేయడం జరిగింది. కావున ప్రజలు ఈ ట్రాఫిక్ మళ్లింపును దృష్టిలో ఉంచుకొని మీయొక్క ప్రయాణాలు చేయాలని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి పత్రికా ముఖంగా తెలియజేశారు.

విశాఖ పట్నం నుండి చెన్నై వైపు వెళ్లే వాహనాలను కత్తిపూడి నుండి జాతీయ రహదారి 216 మీదుగా ఒంగోలు వైపు. విశాఖపట్నం నుండి చెన్నై వెళ్లి వచ్చే వాహనాలను కత్తిపూడి నుండి ఒంగోలు వైపు మళ్లించడం జరిగింది.

చెన్నై నుండి విశాఖపట్నం వైపు వెళ్లే వాహనాలు

1 .ఒంగోలు నుండి రేపల్లె మీదుగా వయ మచిలీపట్నం, లోసర్ బ్రిడ్జి, నరసాపురం, అమలాపురం, కాకినాడ, కత్తిపూడి మీదుగా విశాఖపట్నం వైపు మరలించడం జరిగింది. బుడంపాడు నుండి తెనాలి పులిగడ్డ, మచిలీపట్నం, లోసర్ బ్రిడ్జి, నర్సాపురం, కాకినాడ, కత్తిపూడి వైపు మళ్లింపు. విశాఖపట్నం నుండి హైదరాబాద్ వెళ్ళే వాహనాలను గామన బ్రిడ్జి, దేవరపల్లి, జంగారెడ్డిగూడెం, అశ్వరావుపేట, ఖమ్మం మీదుగా తరువాయి 2లో..

## ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పటిష్ట ఏర్పాట్లు

**సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్**

గన్నవరం, జూన్ 09, మేజర్ న్యూస్: ఈ నెల 12 న రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, కార్యక్రమ ప్రత్యేక అధికారులు ప్రద్యుమ్న, బాబు ఏ, వీర పాండ్యన్, వ్యవసాయ శాఖ కమిషనర్ హరికిరణ్, రాష్ట్ర అదనపు డీజీపి బాగ్చి, ఐ.జీ.లు రాజశేఖర్ బాబు, అశోక్ కుమార్, పోలీస్ కమిషనర్ రామకృష్ణ, కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా పోలీసు అధికారి అద్నాన్ నయీం అస్మిలతో కలిసి కృష్ణాజిల్లా, గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని ఐటీ పార్కు మేధా టవర్స్ సమీపంలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. తొలుత వారు మేధా టవర్స్ సమీపంలో ఎంపిక చేసిన సభాస్థలి వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు విచ్చేయనున్నారన్నారని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ప్రధాన సభాస్థలి వెనుక భాగంలోని గుంటలను పూడ్చి వీఐపీలు వచ్చేందుకు వీలుగా చదును చేసే పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. వేదిక వద్ద, బారికేడింగ్, బ్లాక్ ల విభజన, వంటి ఏర్పాట్లు పక్కాగా చేయాలని సూచించారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమం వీక్షించేందుకు వీలుగా సభ ప్రాంగణంతో పాటు వెలుపల ఎంపిక చేసిన ప్రదేశాలలో ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఆయన ఆ రోజు కార్యక్రమానికి విచ్చేయు ఎమ్మెల్యేలు, కేంద్ర మంత్రులు, రాజకీయ ప్రముఖులు, సాధారణ పౌరులకు వివిధ ప్రదేశాలలో ఎంపిక చేసిన పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. గన్నవరం జాతీయ రహదారి పక్కన గల పెట్రోల్ బంక్, ఎన్టీఆర్ ప్రభుత్వ పశు వైద్య కళాశాల, కేసరపల్లి ముస్తాబాద్ రోడ్డు సమీపంలో రెండు చోట్ల పార్కింగ్ స్థలాలు, ఎలిట్ విస్టాస్, మేధా టవర్స్, ఇతర లేఔట్లలో ఎంపిక చేసిన పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. పార్కింగ్ ప్రదేశాల నుండి





ప్రధాన సభకు చేరుకునేందుకు వీలుగా అప్రోచ్ రహదారులను నిర్మించి, సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ క్రమంలో ఎలీట్ విస్టాస్ లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, న్యాయమూర్తులు తదితర ప్రముఖులకు పార్కింగ్ స్థలాన్ని వారు ఎంపిక చేశారు. అక్కడ నుండి వారు సభాస్థలికి చేరుకునేందుకు వీలుగా అప్రోచ్ రహదారిని ఏర్పాటు చేయాలని, రోడ్డుకు ఇరువైపులా ప్రత్యేకమైన వస్త్రాలతో సుందరీకరించాలన్నారు.

ప్రధానమంత్రి, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రధాన సభ వేదిక వద్దకు చేరుకునేందుకు వీలుగా ప్రత్యేకంగా బారికేడ్ ఏర్పాటు చేయాలని, అప్రోచ్ రహదారిని సక్రమంగా నిర్మించాలని సూచించారు. కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు సంబంధిత తరువాయి 2లో..

### ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గన్నవరం పర్యటన నేపథ్యంలో

## కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

విజయవాడ,గన్నవరం, జూన్ 9, మేజర్ న్యూస్:ఈ నెల 12 న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గన్నవరం పర్యటన నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఎస్పీజి ఐ జి నవనీత్ కుమార్ మెహతా అధికారులకు సూచించారు. ఆదివారం సాయంత్రం గన్నవరం విమానాశ్రయం ఎదురుగా ఐటీ పార్కు మేధా టవర్స్ సమీపంలో ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయుచున్న నేపథ్యంలో ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన ఏర్పాట్లపై ముందస్తు భద్రత సమన్వయం (ఏ ఎస్ ఎల్) నిర్వహించారు.తొలుత ఎస్ పి జి ఐ జి నవనీత్ కుమార్ మెహతా ఏఐజిలు శివకుమార్ ఝా, చేతన్ శర్మ, కార్యక్రమం రాష్ట్ర సమన్వయకర్త పిఎస్ ప్రద్యుమ్న నేతృత్వంలో గన్నవరం



మండలం కేసరిపల్లి ఐటి పార్క్ మేధా టవర్స్ సమీపంలోని సభాస్థలి ప్రాంగణాన్ని పరిశీలించారు.ప్రధానమంత్రి కాన్వాయ్ ఎలా రావాలి ఎలా వెళ్లాలి అని రూట్ మ్యాప్ ద్వారా చర్చించుకుని ఆ మార్గంలో వేదికనుండి గన్నవరం విమానాశ్రయం వరకు ట్రయల్ రన్ కాన్వాయని నడిపించారు. అనంతరం విమానాశ్రయంలో ఐజి అశోక్ కుమార్, కార్యక్రమం ప్రత్యేక అధికారులు వీర పాండ్యన్. హరి కిరణ్, ఐ జి అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా పోలీస్ అధికారి అద్నాన్ నయీమ్ అస్మి లతో కలిసి నవనీత కుమార్ మెహతా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ప్రధాని ప్రధానమంత్రి రాకపోకలకు ఎలాంటి అంతరాయము కలగకుండా గట్టిగా బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ప్రజలకు కూడా రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.సభా ప్రాంగణంలో తొక్కిసలాట జరగకుండా ఏర్పాటు పక్కాగా చేయాలన్నారు.ప్రధానమంత్రితో పాటు ప్రజల కోసం వైద్య శిబిరాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు.

ఈ ఏ ఎస్ ఎల్ లో ఐ ఎస్ డబ్ల్యూ ఎస్ పి శ్రీదేవి, సంయుక్త కలెక్టర్ గీతాంజలిశర్మ , ఐ ఎస్ డబ్ల్యూ అదనపు ఎస్ పి రమణ, డి ఎం హెచ్ ఓ డాక్టర్ గీతా బాయి, డిటి సి పురేందర్, పంచాయతీరాజ్ ఏస్ ఈ. విజయశ్రీ , డి ఎస్ ఓ పార్వతి, పౌరసరఫరాల డిఎం సతీష్, ఎక్సైజ్ సూపరిన్టెండెంట్ ఆవులయ్య, ఫుడ్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు తదితర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ భవన్ లో 'బాబు'ను కలిసిన ఎంపి కేశినేని

విజయవాడ, జూన్ 9,సూర్య బ్యూరో చీఫ్ : భారతదేశ ప్రధానిగా నరేంద్ర మోదీ రాష్ట్రపతి భవన్ లో ఆదివారం జరిగిన ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమంలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు.





అలాగే మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం పార్లమెంట్ భవన్ లో కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, గుంటూరు ఎంపి పెమ్మసాని చంద్రశేఖర్, అమలాపురం ఎంపి జి.ఎమ్.హరీష్ బాలయోగి, వైజాగ్ ఎంపి శ్రీ భరత్ తో కలిసి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ మర్యాద పూర్వకంగా టిడిపి అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిశారు.

## బడేమియాను పరామర్శించిన ఏవన్ శ్రీను

నందిగామ, జూన్ 9, మేజర్ న్యూస్: పట్టణంలోని 11వ వార్డుకు చెందిన షేక్ బడేమియా అనారోగ్య కారణాలతో హాస్పిటల్లో సర్జరీ చేయించుకుని ఇంటి



వద్ద విశ్రాంతి విషయం తెలుసుకొని ఆయన యోగక్షేమాలు 11వ వార్డు టిడిపి ఇంచార్జ్ పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు కె .శ్రీనివాసరావు అడిగి తెలుసుకున్నారు.పార్టీ పరంగా ఆదుకుంటామని ధైర్యంగా ఉండాలని చెప్పారు.

### దాడిలో గాయపడ్డ కార్మికుడికి
## సిపిఎం నాయకుల పరామర్శ

నందిగామ, జూన్ 9, మేజర్ న్యూస్: కొతమాత్మకూరు గ్రామంలో వైసీపీ పార్టీ కి ఓటు వేయ లేదని ఆక్రోశం తో భవన నిర్మాణం కార్మికుడు, కుటుంబ సభ్యులపై దాడి చేసిన సంఘటన ఆలస్యం గా వెలుగులోకి వచ్చింది. వివరాలు ప్రకారం కొతమాత్మకూరు గ్రామంలో భవన నిర్మాణ పనులు చేస్తున్న షేక్ చిన లాల్ షా, భార్య నసీమా,కుమారుడు నాగుల్ మీరాలను, అదే



గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ సుభాని,షేక్ లాల్ లపై దాడి చేశారు. లాల్ షాకు బలమైన దెబ్బలు తగలడంతో నందిగామ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితులను సిపిఎం నందిగామ నాయకులు సయ్యద్ ఖాసిం లు పరామర్శించారు. దాడి చేసిన నిందితులను నందిగామ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## చల్లపల్లిలో బీజేపీ సంబరాలు

చల్లపల్లి,మేజర్ న్యూస్ జూన్ 9 : భారతదేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ మూడవ సారి ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా చల్లపల్లి మండల బీజేపీ ఆధ్వర్యంలో చల్లపల్లి సెంటర్లో ఆదివారం సాయంత్రం సంబరాలు జరిగాయి. స్థానిక శ్రీలక్ష్మీగణపతి దేవాలయంలో బీజేపీ, టీడీపీ, జనసేన నేతలు పూజలు నిర్వహించారు. మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్రజలకు స్వీట్లు



పంపిణీ చేశారు. టపాసులు పేల్చి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పిండి రేవతి, నియో జకవర్గ కో కన్వీనర్ తుంగల గిరి, అవనిగడ్డ మండల అధ్యక్షురాలు బచ్చు విజయలక్ష్మి, పార్టీనేతలు కోగంటి వెంకట ేశ్వరరావు మంచికంటి వెంకట సత్య కిరణ్, బడే శివ, సనకా ప్రశాంత్, వడుగు నాగబాబు, దుర్గారావు, టీడీపీ మండల అధ్యక్షుడు మోర్ల రాంబాబు, పార్టీనేతలు పైడిపాముల స్వప్న, మోర్ల శివ, బోలెం నాగమణి, షేక్ నబీఘోరి, జనసేన నేతలు వేమూరి గోవర్ధన్, ఉరిమి మణికాంత్ తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### నేడు స్కూల్ టీచర్
## కోరట్ల వెంకటేశ్వర రావు సంతాప సభ

నందిగామ, జూన్ 9, మేజర్ న్యూస్: పట్టణానికి చెందిన ప్రైవేటు స్కూల్ టీచర్ కోరట్ల వెంకటేశ్వర రావు సంస్మరణ సభ నందిగామ భారత్ టాకీస్ సెంటర్ లో 10వ తేదీ సోమవారం జరుగుతుందని ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ



మాజీ నాయకులు కోరట్ల లక్ష్మీ నారాయణ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. కోరట్ల వెంకటేశ్వర రావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. సిపిఎం నాయకులు షేక్ ఖాసిం, ఆకుల వెంకట నారాయణ, కర్రి వెంకటేశ్వర రావులు కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

(మొదటిపేజీ తరువాయి)

## ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పటిష్ట ఏర్పాట్లు

అధికారులు సమ న్వయం చేసుకుంటూ అప్పగించిన పనులను పూర్తిచేయాలని, నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. ఈ పర్యటనలో కృష్ణా, గుంటూరు జిల్లాల జాయింట్ కలెక్టర్లు గీతాంజలి శర్మ, జి. రాజ కుమారి,



విజయవాడ, రాజమండ్రి మునిసిపల్ కమిషనర్లు స్వప్నిల్ దినకర్, దినేష్ కుమార్, డిఐజి గోపీనాథ్ జెట్టి, విజయవాడ డిసిపి అధిరాజ్ ఎస్. రానా, గుడివాడ ఆర్డిఓ పి పద్మావతి, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా పరిధిలో ట్రాఫిక్ మళ్లింపు

హైదరాబాద్. భీమడోలు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, చింతలపూడి నుండి ఖమ్మం వైపు. ఏలూరు బైపాస్ నుండి, జంగారెడ్డిగూడెం మీదుగా అశ్వరావుపేట, ఖమ్మం మీదుగా హైదరాబాద్ వైపు. ఏలూరు బైపాస్, చింతలపూడి నుండి సత్తుపల్లి మీదుగా. హనుమాన్ జంక్షన్, నూజివీడు, మైలవరం, ఇబ్రహీంపట్నం, నందిగామ మీదుగా హైదరాబాద్ వైపు మళ్లింపు.

హైదరాబాద్ నుండి విశాఖపట్నం వెళ్లే వాహనాలను

నందిగామ, మధిర, వైరా, సత్తుపల్లి, అశ్వరావుపేట, జంగారెడ్డిగూడెం, దేవరపల్లి, గామన బ్రిడ్జి మీదుగా విశాఖపట్నం వైపు. ఇబ్రహీంపట్నం, మైలవరం, నూజివీడు, హనుమాన్ జంక్షన్ నుండి ఏలూరు బైపాస్ మీదుగా విశాఖపట్నం వైపు. రామవరప్పాడు, నున్న, పాముల కాలవ, వెలగలేరు, జి.కొండూరు, మైలవరం, నూజివీడు, హనుమాన్ జంక్షన్, ఏలూరు మీదుగా విశాఖపట్నం వైపు. విజయవాడ నుండి ఎనికేపాడు మీదుగా 100 అడుగుల రోడ్డు, తాడిగడప, కంకిపాడు, పామర్రు, గుడివాడ నుండి భీమవరం వైపు. పైన తెలిపిన ట్రాఫిక్ మళ్లింపును ప్రజలందరూ దృష్టిలో ఉంచుకొని మీయొక్క ప్రయాణాలను కొనసాగించాలని. అలాగే పోలీస్ వారికి సహకరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

## మొక్కు తీర్చుకున్న టిడిపి నాయకులు

మొక్కు ఫలించడంతో ఉమామహేశ్వరపురం గ్రామ టిడిపి నాయకుల సమక్షంలో ఆయన మొక్కును తీర్చుకున్నారు. ముందుగా శ్రీ కనకదుర్గ



అమ్మవారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 101 టెంకాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పాండు రంగారావు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో ఎన్డీయే కూటమి గెలుపుకు కారణమైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. గన్నవరం నియోజకవర్గాన్ని యార్లగడ్డ వెంకట్రావు, చంద్రబాబునాయుడు గారి సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తారని, రాష్ట్రంలో గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో అగ్రస్థానంలో నిలిపేందుకు అహర్నిశలు శ్రమిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి ప్రధాన కార్యదర్శి పూడి శివ, గ్రంధి శ్రీను, నాగిరెడ్డి, ఆర్. అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.


# అక్షర శిఖరం, అక్షర యోధుడు, ఆదర్శప్రాయుడు రామోజీరావు

రాష్ట్ర రైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు

హనుమాన్ జంక్షన్, జూన్ 9, మేజర్ న్యూస్ : బాపులపాడు మండలం వేలేరు గ్రామంలో రాష్ట్ర రైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు



ఆధ్వర్యంలో అక్షర శిఖరం, అక్షర యోధుడు, ఆదర్శప్రాయుడు, ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు ఆకస్మిక మృతి పట్ల వేలేరు గ్రామంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేములపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మబంధువు పాత్రికేయ రంగంలో రారాజుగా వెలుగొంది అనితరం సాధ్యం గాని రాతిగుట్టలో ప్రపంచం మెచ్చే ఫిలిం సిటీని నిర్మించిన వారి సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ బిరుదును ప్రదానం చేసిందన్నారు. సుప్రభాత వేళ నుండి సూర్యాస్తమయం వరకు ప్రతినిత్యం రామోజీరావు సేవలు ప్రతి ఒక్కరు పొందుతున్నారని అన్నారు. ఈటీవీ, ఈనాడు, సినిమా రంగం, ప్రియా ఫుడ్స్, మార్గదర్శి చిట్స్, కళాంజలి, అన్నదాత తెలుగు వెలుగుల మహా మనిషికి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కన్వీనర్ ఆవిర్నేని భవాని శంకర్, మిల్క్ సొసైటీ అధ్యక్షుడు దోనవల్లి రామారావు, గ్రామ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు కాజా సురేష్, అంగడాల సీతారామస్వామి, కడియాల సాంబశివరావు, ఆవిర్నేని జయబాబు, గోళ్ళ శివ నాగమల్లేశ్వరరావు, దండవం నాగేశ్వరరావు, యార్లగడ్డ సాంబశివరావు,



దోనవల్లి రామదాసు, ముసునూరు పట్టాభి రామయ్య మరియు గ్రామస్తులు పాల్గొని సంతాపం తెలియజేశారు.

# ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు పలువురి అభినందనలు

నందిగామ, జూన్ 9, మేజర్ న్యూస్: శాసనసభ్యులుగా ఎన్నికైన తంగిరాల సౌమ్యకు పలువురు టిడిపి శ్రేణులు, అధికారులు, నియోజకవర్గ ప్రజలు మర్యాదపూర్వకంగా సౌమ్యను కలిసి అభినందనలు తెలిపారు. శుభాకాంక్షలు



తెలియడానికి వచ్చిన అందరికీ సౌమ్య ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# తల్లిదండ్రులు గర్వపడేలా ఎదగాలి

**-వరంగల్ జిల్లా సబ్ జైళ్ల అధికారి జి. విజయ్ డేని**

**-పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి టాపర్లకు సన్మానం, నగదు బహుమతులు**

చల్లపల్లి,మేజర్ న్యూస్ జూన్ 9 : ప్రతిభావంతులైన పేద విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను కొనసాగించి తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలంగాణ రాష్ట్రం వరంగల్



జిల్లా సబ్జైళ్ల అధికారి జి. విజయ్ డేని అన్నారు. ఆదివారం చల్లపల్లి సీఆర్ వికాస కేంద్రంలో ఎస్సార్వైఎస్పీ జూనియర్ కళాశాల పూర్వవిద్యార్థుల అసోసియేషన్ (1987-2020) ఆధ్వర్యంలో చల్లపల్లి, మోపిదేవి, ఘంటసాల మండలాల్లోని ప్రభుత్వ, ఎయిడెడ్, గురుకుల పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతిలు, సన్మాన కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిధిగా పాల్గొన్న విజయ్ డేనీ (కళాశాల పూర్వ విద్యార్థి) మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ గురువులు, తల్లిదండ్రుల సూచనలు పాటించాలని కోరారు. తన జీవితంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొని ఈ స్థాయికి చేరుకున్న వైనం వివరించి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుతూ కష్టపడి చదివితే ఉన్నత స్థానాలకు ఎదుగవచ్చన్నారు.మరో ముఖ్య అతిధి, పూర్వవిద్యార్థి.. విశ్రాంత సుబేదార్ మిలటరీ పోలీస్ మద్దిపట్ల శ్రీనివాసరావు మాటాడుతూ విద్యార్థులు దేశ సేవ చేయాల్సిన ఆవశ్యకత వివరించారు. స్ఫూర్తిదాయక ప్రసంగంతో విద్యార్థులను చైతన్యపరిచారు. చదువులోనూ, జీవితంలోనూ స్నేహితుల పాత్ర చాలా ముఖ్యమని తెలిపారు. 46 మంది విద్యార్థినీ, విద్యార్థులను తల్లి దండ్రులతో కలిసి సత్కరించి రూ.80,500 నగదు బహుమతులను, జ్ఞాపికలను అందచేశారు. కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ టి.సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జి. అశ్విన్కుమార్,



బీడీఆర్, ప్రతినిధులు లంకె సుభాషిణి, వి.చారుమతి, ఎ.సాయికుమారి, అడ్డాడ ప్రసాద్బాబు, నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, ఎండిఎకే. జిలానీ, వాసిరెడ్డి రాకేష్,మాలెంపాటి శ్రీనివాసరావు, వేములపల్లి అనిల్, చేతన్, బొందలపాటి నాగమల్లేశ్వరరావు, ఉప్పాల నాంచారయ్య, మోర్ల శివ, జన్ను నాంచారయ్య, కేతన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించిన యార్లగడ్డ

గన్నవరం, జూన్ 9, మేజర్ న్యూస్:గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదివారం హైదరాబాదులోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద అన్న నందమూరి తారక రామరావుకు నివాళులు అర్పించారు. గన్నవరంలో వల్లభనేని వంశీపై



అత్యధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా ఆయన టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ కి నివాళి అర్పించారు. ఎన్టీఆర్ సమాది వద్ద నివాళులు అర్పించిన వారిలో ఆయనతోపాటు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, గన్నవరం నియోజకవర్గ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి శ్రేణులు ఆస్తులు ధ్వంసం చేశారని ఫిర్యాదు

జగ్గయ్యపేట, జూన్ 9, మేజర్ న్యూస్ : శనివారం రాత్రి జగ్గయ్యపేట పట్టణానికి చెందిన కొందరు టిడిపి కార్యకర్తలు తొర్రగుంటపాలెంకు చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త పాటి సాంబ ఇంటిలోకి చొరబడి ఇంట్లోనీ విలువైన వస్తువులను ధ్వంసం చేసి చంపుతామని బెదిరించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బాధితుడు పాటి సాంబ మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలైన తోట నరసింహారావు, ముత్యాల గోపి, తోట నాగరాజు, పాశం శ్రీరామ్, పాశం అశోక్,




నాగేశ్వరరావులు తనకు ఫోన్ చేసి నిన్ను చంపేస్తామంటూ బెదిరి స్తున్నారు అని అర్ధరాత్రి 2గం సమయాల్లో తన ఇంట్లోకి చొరబడి విలువైన వస్తువులు ఏసి, వాషింగ్ మిషన్, ఎల్ఈడి టీవీ, ఫ్రిజ్ తదితర వస్తువులను ధ్వంసం చేయడంతో పాటు నగదు,బంగారాన్ని దోచుకొని వెళ్లారని వారి వలన తనకు ప్రాణహాని ఉందని సాంబా సిఐ కార్యాలయంలో రాత పూర్వకంగా ఫిర్యాదు చేశామని తెలిపారు. నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సిఐ జానకిరామ్ ని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కె డి సి సి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హాఫీజ్ జున్నిసా ఫిరోజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటూరి చిన్న, కౌన్సిలర్లు పందుల రోశయ్య, దువ్వల రామకృష్ణ, పూసల పుల్లారావు, వైసిపి పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్స్ అభివృద్ధికి కృషి చేయాలి

మచిలీపట్నం, మేజర్న్యూస్ : మచిలీపట్నం నియోజకవర్గ శాసనసభ్యునిగా



ఎన్నికైన కొల్లు రవీంద్రను ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ మచిలీపట్నం డివిజన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ప్రైవేట్ స్కూల్స్ అభివృద్ధికి కృషి చేయాలని రవీంద్రని కోరారు. ఎమ్మెల్యే రవీంద్రని కలిసిన వారిలో అసోసియేషన్ అధ్యక్షులు స్టేట్ కౌన్సిల్ అధ్యక్షులు కొమరగిరి చంద్రశేఖర్, స్టేట్ కౌన్సిల్ సలహాదారు వి సుందర రామ్, సీహెచ్ రాజు, కృష్ణాజిల్లా అధ్యక్షులు ఏ.వి.జి.ఎస్.ఆర్. గౌరీ ప్రసాద్, ఉపాధ్యక్షులు నవీన్, డివిజన్ అధ్యక్షులు కె.వి. జాన్, డివిజన్ కార్యదర్శి కె. నాగమోహనరావు, డివిజన్ సభ్యులు రామకృష్ణ, శివ ప్రసాద్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## తాతయ్యకు బ్రహ్మరథం పట్టిన మంగొల్లు గ్రామ ప్రజలు

**ఘన విజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు: తాతయ్య**

**నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా: శ్రీరాం**

వత్సవాయి, జూన్ 9, మేజర్ న్యూస్: జగ్గయ్యపేట శాసనసభ్యునిగా ఎన్నికైన శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మండలంలోని మంగోల్లు గ్రామంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఊరి పొలిమేరకు చేరుకున్న తాతయ్యకు



మహిళలు పెద్ద ఎత్తున ఎదురేగి హారతులు ఇచ్చి విజయ తిలకం దిద్దారు. పొలిమేరల నుండి బయలుదేరి విజయోత్సవ ర్యాలీ గ్రామంలోని అన్ని వీధుల్లో కలియతిరిగి సభా ప్రాంగణానికి చేరుకుంది. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించడంతో తాతయ్య కేకు కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ తనకు ఇంతటి ఘనవిజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో వ్యాప్తంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని జిల్లాలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని తాతయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టిడిపి శ్రేణుల పాదయాత్ర

నందిగామ, జూన్ 9, మేజర్ న్యూస్: మండలం లోని కంచల గ్రామ తెలుగుదేశం పార్టీ మరియు జనసేనపార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు అయ్యేందుకు ఎన్డీఏ కూటమికి మెజార్టీ సీట్లు



(వచ్చినందుకు) గెలిచినందుకు మరియు విజయవాడ పార్లమెంట్ మెంబర్ కేశినేని శివనాథ్ చిన్ని,నందిగామ శాసనసభ్యులుగా తంగిరాల సౌమ్య ,జగ్గయ్యపేట నియోజకవర్గం శాసనసభ్యులుగా శ్రీ రా%శీ% రాజగోపాల్ తాతయ్య మైలవరం శాసనసభ్యులు గా వసంత కృష్ణ ప్రసాద్ ల ఎన్నికైనందుకు గాను, కంచల గ్రామం నుండి పాదయాత్ర గా నడుచుంకుంట్టు అంబారుపేట శ్రీ సత్యమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడి నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్, కంచల గ్రామ తెలుగుదేశం పార్టీ ,జనసేన నాయకులు కార్యకర్తలు అబిమానులు మొక్కుబడిని చెల్లించుకున్నారు.అయితవరం, అంబారుపేట గ్రామ తెలుగ్దుశంపార్టీ నాయుకులు, కార్యకర్తలు తమ గ్రామలలో ఎదురు వెళ్లి స్వాగతంపలికి శాలువలతో సత్కరించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రామ్మోహన్ నాయుడు కి కేంద్ర క్యాబినెట్ లో చోటుదక్కడం సంతోషం

మచిలీపట్నం, మేజర్న్యూస్ : ఎన్డిఏ కూటమిలో భాగంగా బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న శిష్యులు, శ్రీకాకుళం ఎంపీ, దిగవంత కేంద్ర మంత్రి ఎర్రన్నాయుడు కుమారుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు కి కేంద్ర క్యాబినెట్ లో చోటుదక్కడం సంతోషంగా ఉంది అని కొనకళ్ల నారాయణరావు అన్నారు. వారితో పాటుగా గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్ర శేఖర్ కి మరియు నరసాపురం ఎంపీ శ్రీనివాస వర్మ కు అభినందనలు తెలిపారు. కింజారపు రామ్మోహన నాయుడు గత మూడు పర్యాయాలుగా శ్రీకాకుళం నుండి ఎంపీ గా గెలుపొంది వెనుకబడిన ఆ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేసారు. ఆంధ్ర రాష్ట్ర అబివృద్ధి కొరకు ప్రతిపక్ష నేతగా రామ్మోహన్ నాయుడు పోరాడిన తీరు అభినందనీయం. ఆంధ్ర రాష్ట్ర విభజనలోని ప్రతి హామీని నెరవేర్చే దిశగా వారు పని చేస్తారని ఆశిస్తున్నాం. రైల్వే జోన్, ప్రత్యేక హొదా, ఇలాంటి విభజన హామీలపై ద్రుష్టి పెట్టి ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్ తదితరులు పాల్గొన్నారు.



## మీడియా రంగానికే ఆదర్శం రామోజీరావు

మచిలీపట్నం, మేజర్న్యూస్ : ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు పత్రికా రంగానికే ఆదర్శనీయులను పలువురు సీనియర్ పాత్రికేయులు అన్నారు. మచిలీపట్నం మీడియా మిత్రులు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహం నందు రామోజీరావు సంతాప సభ నిర్వహించారు. తొలుత రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు సీనియర్ పాత్రికేయులు మీడియా రంగానికి రామోజీరావు చేసిన సేవలను శ్లాఘించారు. పత్రికా రంగంలో నూతన ఒరవడిని సృష్టించారన్నారు. తెలుగు భాషాభివృద్ధికి, సినీ రంగానికి రామోజీరావు విశిష్ట సేవలందించారన్నారు. ఎంతో మంది పాత్రికేయులకు ఈనాడు స్కూల్ ఆఫ్ జర్నలిజం ద్వారా శిక్షణ ఇచ్చారన్నారు. తెలుగు మీడియా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకుని వచ్చి తెలుగు పత్రికలను జాతీయ స్థాయిలో నిలిపిన ఘనత రామోజీరావుకే దక్కుతుందన్నారు. తన స్వగ్రామమైన పెదపారుపూడిలో రామోజీ ఫౌండేషన్ ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు నందం రామారావు, మన్నె సోమేశ్వరరావు, దాసరి రాంబాబు, చందమామ బాబు, కారుమూరి రాజేంద్ర ప్రసాద్, కృష్ణప్రసాద్, మట్టా శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.